## జీవీఎంసీ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

విశాలాంధ్ర బ్యూరో – విశాఖపట్నం: విశాఖపట్నం జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జీవీఎంసీ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు చేపట్టారు. బుధవారం సాయంత్రం తన కార్యాలయంలో సంబంధిత పత్రాలపై సంతకం చేసి అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. దీనిపై పలువురు జిల్లా స్థాయి అధికారులు, జీవీఎంసీ అధికారులు హర్షం వ్యక్తం చేశారు.

# పాలనను పరుగులు పెట్టిస్తాం

## విశాఖ జిల్లా అభివృద్ధిపై సమీక్షలో సీఎం చంద్రబాబు

విశాలాంధ్ర బ్యూరో – విశాఖపట్నం: ప్రజలు కూటమిపై అనేక ఆశలు పెట్టుకున్నారని, మళ్లీ 1995 నాటి సిఎం అని ప్రకటించానని, పాలన పరుగులు పెట్టాలని, అధికార యంత్రాంగం బాధ్యతతో పనిచేయాలని సీఎం చంద్రబాబునాయుడు అన్నారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టుల స్థితిగతులపై విశాఖ విమానాశ్రయంలో సీఎం చంద్రబాబు రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను సంతోషపరిచే విధంగా అధికారులు వ్యవహరించవద్దు అని, ప్రజలకు మేలు చేసేలా పనిచేయాలన్నారు. రెడ్ కార్పెట్లు వద్దు....తమది సింపుల్ గవర్నమెంట్ అని ఎఫెక్టివ్ గవర్నెన్స్ అనేది మా విధానం అన్నారు. గత ప్రభుత్వ 5 ఏళ్ల పాలనలో ఉత్తరాంధ్రకు తీవ్ర నష్టం జరిగిందని, ఉత్తరాంధ్రలో తాగునీటి ప్రాజెక్టులు అన్నీ మూలనపడ్డాయన్నారు. పుష్కర లిఫ్ట్ నుంచి అనకాపల్లికి నీరు తేవాలి అంటే రూ.800 కోట్లు ఖర్చుపెట్టాలని, ఇది పూర్తి అయితే 2 లక్షల ఎకరాలకు నీరు వస్తుందన్నారు. విశాఖ పట్టణానికి కూటమి రుణపడి ఉందని, తమకు అలాంటి ఆదరణ ఈ ప్రాంతంలో ఉందన్నారు. విశాఖ అంటే హుద్ హుద్ ముందు...హుద్ హుద్ తరువాత అనే విధంగా మార్చామని, ఆ సమయంలోనే కొత్త ఎయిర్ పోర్టు గురించి ఆలోచన చేశామన్నారు. భోగాపురం ఎయిర్ పోర్ట్ తెచ్చామని, 2026 నాటికి భోగాపురం ఎయిర్ పోర్ట్ పూర్తి చేస్తామన్నారు. మరో 500 ఎకరాలు కూడా ఇచ్చి....ఎయిర్ పోర్ట్ అభివృద్ధి చేస్తామన్నారు. ఎయిర్ పోర్ట్‌కు అనుబంధంగా ఉండే రోడ్లను అభివృద్ధి చేయాలన్నారు. 12 జంక్షన్ల వద్ద ఉన్న సమస్యను పరిష్కరించి, స్టేట్ హైవేకు కూడా ఎయిర్ పోర్టుతో కనెక్టివిటీ పెంచాలన్నారు. విశాఖ నుంచి భోగాపురం వరకు వయా భీమిలి మీదుగా బీచ్ కారిడార్ అభివృద్ధి చేయాలన్నారు. రానున్న రోజుల్లో ఇవన్నీ చేపట్టి పూర్తి చేయాలన్నారు. మెడ్ టెక్ జోన్‌ను మరింత అభివృద్ధి చేయాలని, తదుపరి ఫేజ్ అభివృద్ధి చేయాలన్నారు. దీనిపై ప్రణాళిక సిద్ధం చేయాలని కూడా ఆదేశించారు. బీచ్ రోడ్‌ను శ్రీకాకుళం వరకు తీసుకుపోవాలని, మూలపేట వరకు రోడ్లను విస్తరించాలన్నారు. మెట్రో ప్రాజెక్టును మళ్లీ పట్టాలు ఎక్కించాలని, నాడు స్థలం ఇచ్చిన దగ్గరే ట్రైబల్ యూనివర్సిటీ మొదలు పెడతామన్నారు. రైల్వే జోన్‌కు అవసరమైన ల్యాండ్ ఇవ్వలేదనే వివాదం ఉందని, వాళ్లకు ఆమోద యోగ్యమైన స్థలం ఇచ్చి రైల్వే జోన్ పనులు పూర్తిచేయాలన్నారు. పంచగ్రామాల సమస్యను, టిడ్కో ఇళ్లను లబ్దిదారులకు అందజేయాలని, గంజాయి విషయంలో చిన్న పొరపాటు కూడా జరగకూడదన్నారు. తప్పు చేసిన వారి ఆఫీసుల వద్ద నిరసనలు అవసరం లేదని చట్ట ప్రకారం మనం ముందుకు వెళదామన్నారు. విశాఖ పోర్టులో పొల్యూషన్‌ను తగ్గించాలని, దీనిపై ప్రత్యేక ప్రణాళిక అమలు చేయాలన్నారు. ఎన్టిపిసి పవర్ స్టేషన్‌ను గ్రీన్ పవర్ స్టేషన్‌గా చేసేందుకు ముందుకు వచ్చారన్నారు. విశాఖలో మంచి తాగునీటిని అందించాలని, నేరుగా ట్యాప్ నీరు తాగే పరిస్థితి రానున్న రోజుల్లో రావాలన్నారు. ఆ స్థాయిలో నీటి శుద్ధి జరగాలన్నారు. పోలవరం నీరు వస్తే విశాఖకు తాగునీటి సమస్యపరిష్కారం అవుతుందన్నారు.

సింహాచలం భూముల్లో చాలా మంది ఇళ్లు కట్టుకున్నారని, అన్నీ పరిశీలించి వాళ్లకు అనుమతులు ఇవ్వాలన్నారు. ఇలాంటి చోట కొంచెం హ్యూమన్ యాంగిల్‌తో నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. విశాఖలో పెద్దఎత్తున భూ ఆక్రమణలు జరిగాయని, బలవంతంగా భూములు తీసుకున్న వారి నుంచి మళ్లీ స్థలాలు వెనక్కి ఇప్పించాలన్నారు. భూ కబ్జాలు చేసేవారిపై కఠినంగా వ్యవహరించాలన్నారు. చోడవరం -మాడుగుల మధ్యలో సెజ్ తీసుకువస్తామన్నారు. 13.5 శాతం నుంచి 10.3 కు గ్రోత్ రేట్ పడిపోయిందని, దీని వల్ల ఒక శాతనికి రూ.15 వేల కోట్ల చొప్పున రూ.45 వేల కోట్ల రెవెన్యూ జనరేషన్ తగ్గిపోయిందన్నారు. ఆ డబ్బు వచ్చి ఉంటే ఈ ఇబ్బందులు ఉండేవి కావని, అందుకే అభివృద్ధికి, వెల్ఫేర్‌కు సంబంధం ఉందని, అభివృద్ధి చేస్తే సంపద వస్తుందని, ఆ సంపదతో మళ్లీ సంక్షేమం అందించేలా ఉండాలన్నారు.

## విశాఖలో ముఖ్యమంత్రికి ఘన స్వాగతం

విశాలాంధ్ర – గోపాలపట్నం: ఒకరోజు పర్యటనలో భాగంగా గురువారం సాయంత్రం విశాఖపట్నం విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఘన స్వాగతం లభించింది. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ పనులు పరిశీలన అనంతరం ఆయన హెలికాప్టర్ ద్వారా నేరుగా ఏపీ మెడ్ టెక్ జోన్ సమీపంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు 3:52 గంటలకు చేరుకున్నారు. ఈ క్రమంలో స్థానిక నేతలు, అధికారులు పుష్పగుచ్ఛాలు అందజేసి ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. విశాఖపట్నం ఎంపీ శ్రీ భరత్, పరిశ్రమల శాఖ మంత్రి టి.జి.భరత్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస రావు, ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, ఎమ్మెల్సీ రామారావు, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ ఎస్. బాగ్చి, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, తెదేపా నేతలు గండిబాబ్జి, సీతంరాజు సుధాకర్, కిదారి శ్రావణ్ కుమార్ తదితరులు ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. అనంతరం మెడ్ టెక్ జోన్ పరిధిలోని కలాం కన్వెన్షన్ సెంటర్ కి కాన్వాయ్ ద్వారా చేరుకున్నారు.

## ఇంట్లో చోరీ

విశాలాంధ్ర – తగరపువలస: భీమిలి పోలీస్ స్టేషన్ పరిధి టి.నగరపాలెంలో మొల్లి పెంటయ్య ఇంట్లో దొంగతనం జరిగింది. సుమారు మూడు తులాల బంగారం, యాభై వేలు నగదు, పది తులాల వెండి పోయినట్లు ఫిర్యాదుదారుడు, కుటుంబ సభ్యులు తెలియజేశారు. రాత్రి ఇంటి స్లాబ్ పైన నిద్రిస్తుండగా ఎవరో గేట్లు కొడుతున్నట్టుగా అనిపించిందని వెళ్లి చూడగా గుర్తు తెలియని వ్యక్తులు పారిపోయారని పేర్కొన్నారు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. రంగంలోకి దిగిన క్లూస్ టీం, డాగ్స్ స్క్వాడ్ భీమిలి పోలీసు వారు దర్యాప్తు చేస్తున్నారు.

## మానవసేవయే మాధవ సేవ

విశాలాంధ్ర – మల్కాపురం: మనుషులకు సేవ చేయడమే నిజమైన దైవసేవ అని ఇండియన్ మారిటైమ్ యూనివర్సిటీ విశ్రాంత ఉద్యోగిని నందూరి సీతాకుమారి అన్నారు. స్థానిక జ్ఞానాపురంలోని మదర్ థెరిస్సా వృద్ధాశ్రమంలో జరిగిన సేవా కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా ప్రసంగించారు. వృద్ధులకు సేవ చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. సేవా చేయడంలోనే నిజమైన ఆనందం, సంతృప్తి ఉన్నాయని ఆమె అన్నారు. అనంతరం వృద్ధులకు 40 దుప్పట్లు, 40 స్టీలు పాత్రలు, స్వీట్స్‌ను ఆమె పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రత్యూష, సాయి, జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి, వాలంటీర్లు దివ్య, గౌతమి వృద్ధాశ్రమ సిస్టర్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ రేడియో ఆర్టిస్ట్ మరియు ఆధ్యాత్మికవేత్త అయిన వరదాచారి జయంతి సందర్భంగా ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.

# ఏఐటీయూసీ జాతీయ సమితి సమావేశాలు విజయవంతం చేయండి

### జిల్లా ప్రధాన కార్యదర్శి జిఎస్‌జె అచ్యుతరావు

విశాలాంధ్ర – విశాఖ: సెప్టెంబర్ మొదటి వారంలో మూడు రోజుల పాటు విశాఖలో ఏఐటీయూసీ జాతీయ సమితి సమావేశాలు నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి జిఎస్‌జె అచ్యుతరావు తెలిపారు. విశాఖలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సమావేశాలకు దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి 500 మంది ప్రతినిధులు, జాతీయ అగ్ర నాయకత్వం హాజరు కానున్నారని చెప్పారు. ఈ నెల 8వ తేదీన జరిగిన ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సమావేశాల్లో ఈ మేరకు నిర్ణయించామని తెలిపారు. సమావేశాల మొదటి రోజు వేలాది మంది కార్మికులతో ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపైన, ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటీకరించాలన్న ప్రభుత్వ నిర్ణయాలపైనా, దేశంలో ఉన్న 46 కోట్ల మంది అసంఘటిత రంగ కార్మికుల సమస్యలపైన చర్చించి భవిష్యత్తు కార్యాచరణను రూపొందిస్తామని తెలిపారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కార్మిక హక్కులపైన, చట్టాలపైన దాడి చేస్తూ పలు ఇబ్బందులకు గురి చేస్తున్నదని చెప్పారు. ఈ దేశంలో 4కోట్లగా వున్న ప్రభుత్వ రంగ ఉద్యోగులకు 40 కోట్లగా వున్న అసంఘటిత రంగ కార్మికులకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలు ఉన్నాయని విమర్శించారు. 42 కార్మిక చట్టాలను 4 కోడ్ లుగా పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా, కార్మిక హక్కులను అణగదొక్కే విధంగా మార్చవేసారని విమర్శించారు. దేశ స్వాతంత్రం అనంతరం ప్రభుత్వ రంగ పరిశ్రమలు అభివృద్ధి చెంది దేశానికి వెన్నుముకగా నిలబడ్డాయన్నారు. ప్రజల సొమ్ముతో నిర్మితమైన ప్రభుత్వ రంగాన్ని గత పదేళ్ళుగా మోడీ ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తులకు కారుచౌకగా అమ్మివేయాలని చూస్తోందని ధ్వజమెత్తారు. దేశంలో 46 కోట్ల అసంఘటిరంగ కార్మికులకు కనీస వేతనాలు పిఎఫ్, ఈఎస్ఐ, బోనస్, సెలవులు, గ్రాడ్యుటీ వంటి సౌకర్యాలు ఏ ఒక్కటీ అమలు కావటం లేదన్నారు. కనీస వేతనాలు కూడా చెల్లించకపోవడంతో కార్మికులు అర్థాకలితో బతుకుతున్నారన్నారు. వీటన్నింటిపై ఏఐటీ యూసీ ఐక్య పోరాటాలకి పిలుపునిస్తుందని చెప్పారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎం. మన్మధరావు, డిప్యూటి ప్రధాన కార్యదర్శి బి.వెంకటరావు, ఉపాధ్యక్షులు రెహమాన్, కోశాధికారి కె.సత్యాంజనేయ, స్టీల్ గుర్తింపు సంఘం(ఏఐటియుసి) కోశాధికారి రాజుబాబు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగుల పరిరక్షణకు ఈయూ అలుపెరగని పోరాటం

### ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ

విశాలాంధ్ర – విశాఖ సిటీ: ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ 73వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం డిపో ప్రధాన గేటు ముందు ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి, యూనియన్ డిపో గౌరవ అధ్యక్షులు పడాల రమణ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1952లో ఏఐటీయూసీ సారధ్యంలో ఆవిర్భవించిన ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నైజాం నవాబ్ ఆధీనంలో రోడ్డు రవాణా కార్మికులను ఐక్యం చేసి వారి హక్కులు రక్షణ కోసం వీరోచిత పోరాటాలు చేసిందన్నారు. అనేక కార్మిక చట్టాలను సాధించిన ఘన చరిత్ర ఈయూకే దక్కుతుందన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసిన తర్వాత సర్వీస్ రూల్స్ ప్రకారం ఆర్టీసీ కార్మికుల రావలసిన జీతభత్యాలు, ఇతర సౌకర్యాల సాధన కోసం ఏపీ ఎస్ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కృషి చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి నందమూరి రామారావు, డిపో కార్యదర్శి కేపీ రాజు, డిపో అధ్యక్షులు డి.చిన్నారావు, జీకేఎం రాజు, ఏఐటీయూసీ మధురవాడ జోన్ నాయకులు వైఎస్ మూర్తి, పొన్నాడ సాయి, ఆర్.రాజు తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు వివాదాల్లో ఉన్న భూములపై అక్రమ కట్టడాలా...!

విశాలాంధ్ర – ఆనందపురం: ఆనందపురం పరిసర ప్రాంతాల్లో భూములు రేటుకి గిరాకీ రావడంతో అక్రమదారులు రెచ్చిపోతున్నారు. అడ్డగోలుగా నిర్మాణాలు చేపట్టి లక్షల్లో సొమ్ము చేసుకోవడానికి ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. వివరాల్లోకెళ్తే మండలంలో

గంభీరం పంచాయతీ ఆర్టీవో ఆఫీస్ ప్రక్కన గువ్వల వారి కల్లాలు సర్వేనెంబర్ 145లో నాయకులు అండతో అక్రమ షెడ్ల నిర్మాణం సాగుతుంది. చిన్న చిన్న షెడ్లుగా నిర్మించి విద్యుత్ ఇంటి పన్ను సమకూర్చి ఒక్కో షెడ్డు అమ్మకానికి సుమారుగా 15 నుంచి 20 లక్షల వరకు వసూలు చేస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. ఎటువంటి పత్రాలు లేకపోయినా అక్రమదారులు ఇష్టారాజ్యంగా స్థలాల్లో నిర్మాణాలు చేపట్టి రాత్రికి రాత్రే షెడ్ల నిర్మాణానికి ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. సర్వే నెంబర్ 145లో డీ -పట్టా భూమి ప్రభుత్వ సేకరణ అనంతరం అది గయ్యాలు భూమిగా మారింది. కోర్టు పరిధిలో ఉన్నప్పటికీ కబ్జాదారులు ఆగడం లేదు. అన్నింటికి అనువైన ప్రాంతం కావడంతో ఈ స్థలం కోసం ఎగబడుతున్నారు. అప్పట్లో ఈ భూములపై స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో అనేకమార్లు ఫిర్యాదులు చేసినట్లు తెలుస్తుంది. సర్వేనెంబర్ 145లో ఉన్న మొత్తం విస్తీర్ణం 7 ఎకరాల 38 సెంట్లు ప్రభుత్వ భూమి కలదు. ఇందులో ఏపీఐఐసీకి 3 ఎకరాల భూమి సరిపోతుందని మిగిలిన 4.38 ఎకరాలు భూమిని అప్పట్లో స్థానిక రెవెన్యూకి అప్పగించారు. డి పట్టా ప్రభుత్వ స్థల భూమి కోర్టు పరిధిలో ఉన్నప్పటికీ నిర్మాణాలు చేపట్టడం ఏంటని రెవెన్యూ అధికారులు చొరవ తీసుకొని భూములు కాపాడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## మధురవాడ రైతు బజారును

# మోడల్ రైతుబజారుగా తీర్చిదిద్దుతా

### ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

విశాలాంధ్ర – మధురవాడ: మధురవాడ రైతు బజార్‌ను మోడల్ రైతు బజార్‌గా తీర్చిదిద్దుతానని మాజీ మంత్రి, భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. గురువారం 5వ వార్డు మధురవాడ రైతు బజార్‌లో సరసమైన ధరలకు నాణ్యమైన సరుకుల అమ్మకం పేరిట నుతనంగా ఏర్పాటు చేసిన దుకాణ సముదాయాన్ని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రారంభించారు. అనంతరం స్థానిక రైతులు, దుకాణదారులతో ముచ్చటించి స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గంటా శ్రీనివాసరావు స్థానిక మీడియాతో మాట్లాడుతూ నిత్యావసర సరుకుల ధరలు నియంత్రణ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. నాణ్యమైన బియ్యం, కంది పప్పు మొదటి విడతగా బహిరంగ మార్కెట్ కంటే ఇక్కడ రాయితీ ధరలతో అమ్మకాలు జరుగుతాయి అన్నారు. కిలో దేశవాళీ కందిపప్పు బహిరంగ మార్కెట్లో రూ.181లో ఉండగా రూ.160లకు, స్టీమ్డ్ బివిటి సోనా మసూరి బియ్యం కిలో రూ.56లకు గాను రూ.49 లకు, పచ్చ బివిటి బియ్యం కిలో రూ.53లకు గాను రూ.48లకు ప్రస్తుతం ఇక్కడ రైతు బజార్లో విక్రయిస్తున్నారన్నారు. రైతులకు, కొనుగోలుదారులకు దళారీ మధ్యవర్తి వ్యవస్థ లేకుండా నాణ్యమైన సరుకులు కాయగూరలు ప్రజలకు అందించేందుకు గత టీడీపీ ప్రభుత్వంలో ఆవిర్భవించిన రైతు బజార్లు గత ఐదేళ్ల వైసీపీ పాలనలో నిరాధరణకు గురయ్యాయని ఆరోపించారు. దాదాపు విశాఖ నగరంలోని 13 రైతు బజార్లలో ఇదే పరిస్థితి నెలకొంది అన్నారు. గత ప్రభుత్వం కనీస మౌలిక వసతులు కల్పించకపోగా, దుకాణాల అద్దెలు పెంచి రైతులపై పెను భారం మోపడం పట్ల వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు అన్నారు. తాజా పరిస్థితులు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కరిస్తామని ఎమ్మెల్యే చెప్పారు. మధురవాడ రైతు బజార్లో 84 షాపులకు అదనంగా మరికొన్ని షాపుల నిర్మాణం, ట్రాఫిక్ క్రమబద్దీకరణ, ధరలపై ఖచ్చితమైన ఆదేశాలు వంటి అభివృద్ధి కార్యక్రమలు శరవేగంగా జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఓ సివిల్ సప్లై సూర్య ప్రకాశ్‌రావు, ఆర్ఐ రామకృష్ణ, ఐదవ వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత, భీమిలి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు, ఎమ్మెల్యే గంట శ్రీనివాసరావు ప్రతినిధి చిక్కాల విజయబాబు, రాష్ట్ర టిడిపి బి.సి.సెల్ కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు, టిడిపి రాష్ట్ర సమాచార విభాగం కార్యదర్శి పిల్లా వెంకట్రావు, టిడిపి నాయకులు వాండ్రాసి అప్పలరాజు, టి.పి.పి జిల్లా పార్లమెంటరీ పార్టీ ఉపాధ్యక్షులు బోయి శ్రీను, భీమిలి నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు బోయి రమాదేవి, మాజీ కార్పొరేటర్ సోంబాబు, ఐదవ వార్డ్ అధ్యక్షులు నాగోతి సత్యనారాయణ (జపాన్) తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు: తహశీల్దార్

### ఆక్రమిత ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు

విశాలాంధ్ర – పద్మనాభం: ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చర్యలు తప్పవని పద్మనాభం తహశీల్దార్ ఎన్.వెంకట్రావు హెచ్చరించారు. విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం కృష్ణాపురం రెవెన్యూ పరిధి 82 సర్వే నంబర్లో ఎనిమిది ఎకరాల 50 సెంట్లు ప్రభుత్వ భూమిలో జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరీంధర్ ప్రసాద్ ఆదేశాల మేరకు తహశీల్దార్ ఎన్.వెంకటరావు హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. ఏడాది క్రితం సంబంధిత కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూమిని ప్రైవేట్ వ్యక్తులు ఆక్రమించేందుకు పన్నాగం పన్నారు. దీంతోపాటు క్రయ విక్రయాలకు జరుపుకునేందుకు సిద్ధపడ్డారు. విషయం తెలుసుకున్న ఆర్డీవో భాస్కర్ రెడ్డి, తహశీల్దార్ వేణుగోపాల్ రెవెన్యూ సిబ్బందితో కలిసి హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. అనంతరం కొద్దిరోజుల క్రితం ప్రైవేట్ వ్యక్తులు ఆ హెచ్చరిక బోర్డును తొలగించి ప్రభుత్వ భూమిని చదును చేశారు. విషయం తెలుసుకున్న ప్రస్తుత తహశీల్దార్ ఎన్.వెంకటరావు సిబ్బందితో కలిసి రికార్డులను పరిశీ లించారు. బుధవారం సంబంధిత ప్రభుత్వ భూమిని పరిశీలించి, గురువారం వెళ్లి మరల హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. ప్రైవేట్ వ్యక్తులు ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు. ప్రభుత్వ భూములపై నిఘా పెట్టాలని వీఆర్వోలను ఆదేశించారు. మండల సర్వేయర్ వి.లీల, ఆర్ఐ కోటేశ్వరరావు, వీఆర్వో రవికుమార్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు బజార్లలో ప్రత్యేక కౌంటర్లు ప్రారంభం

విశాలాంధ్ర – గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ పశ్చిమ నియోజకవర్గం శాసన సభ్యుడు గణబాబు గురువారం మర్రిపాలెం రైతుబజార్‌లో కందిపప్పు, రైస్ స్పెషల్ కౌంటర్‌ను ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అదేశాల మేరకు మర్రిపాలెం రైతు బజార్లో పెద్ద సంస్థ రిటైల్ దుకాణంలో స్పెషల్ కౌంటర్ ద్వారా కందిపప్పు, బియ్యాన్ని మార్కెట్ ధర కంటే తక్కువ రేట్లలో ఈ తరహా నిత్యావసర వస్తువులు విక్రయాలు ప్రజలకు దోహద పడుతుందన్నారు.

పెదగంట్యాడ: పెద గంట్యాడ రైతు బజారులో సబ్సిడీపై కంది పప్పు – బియ్యం అందించే కౌంటర్ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ప్రారంభమైంది. పెద 75వ వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మిబాయి వెంకట రమణా రెడ్డి చేతుల మీదుగా ఈ కౌంటర్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ

అధికారులు సూర్య ప్రకాష్, కృష్ణ, నాయకులు విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ ఉపాధ్యక్షులు పులి వెంకట రమణారెడ్డి, నమ్మి అప్పారావు, ములకలపల్లి పెంటయ్య, జ్యోతి రెడ్డి, గొందేసి గురప్ప, ఈశ్వరరావు, దీపక్, కుమార్, పుష్ప, సోము నాయుడు, నాగరాజు, అప్పారావు, హరీష్, పెంటయ్య, అప్పల రెడ్డి, పెరుమాళ్, కాకినాడ అప్పల రాజు, రమణ, గోవింద రాజు పాల్గొన్నారు.

## గీతంలో డాక్టర్ రెడ్డీస్‌ల్యాబ్ ప్రాయోజిత బిఎస్సీ కోర్సు

విశాలాంధ్ర – మధురవాడ: ప్రముఖ ఔషధ పరిశ్రమ డాక్టర్ రెడ్డీస్‌ల్యాబ్ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయనిక శాస్త్ర విభాగంతో కలిసి ప్రారిశ్రామిక అవసరాలను అనుగుణంగా నిర్వహిస్తున్న బీఎస్సీ కెమిస్ట్రీ డిగ్రీ కోర్సుల తరగతులు గురువారం ప్రారంభం అయ్యాయి. విద్యార్థుల ఎంపికతో పాటు వారి చదువుకు అయ్యే వ్యయాన్ని సహితం డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ పూర్తిగా భరించడం అభినందనీయమని తరగతుల ప్రారంభం సందర్భంగా స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కృష్ణ పేర్కొన్నారు. పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా రసాయన శాస్త్రంలో పీజీ కోర్సు సహితం ప్రారంభించడానికి తాము సిద్ధంగా ఉన్నామని ఆయన వెల్లడించారు. స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వేదవతి మాట్లాడుతూ గీతంలో శాస్త్ర పరిశోధనలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, అధునాతన ప్రయోగశాలలో విద్యార్థులకు శిక్షణ ఇస్తామన్నారు. కెమిస్ట్రీ విభాగం అధిపతి ప్రొఫెసర్ ఎన్‌వీఎస్ వేణుగోపాల్ మాట్లాడుతూ వివిధ పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా బీఎస్సీ, ఎమ్మెస్సీ కోర్సులను నిర్వహిస్తున్నామని తెలిపారు. బీఎస్సీ రసాయన శాస్త్ర కోర్సు విశేషాలను వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ మానవ వనరుల విభాగం మేనేజర్ లక్ష్మిదుర్గా, కోఆర్డినేటర్ డాక్టర్ ఎమ్.సురేష్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. డాక్టర్ అలిస్ రింకి రోబర్ట్ కార్యక్రమ సందాన కర్తగా వ్యవహరించారు.

విశాలాంధ్ర
విశాఖపట్నం
పేజి : 2
శుక్రవారం 12, జూలై, 2024

# ఈ ఏడాది విశాఖలో సీఐఐ భేటి




### వర్చువల్‌గా సిఐఐ ప్రతినిధులతో సీఎం చంద్రబాబు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశాఖపట్నంలో సీఐఐ ప్రతినిధులతో గురువారం వర్చువల్‌గా భేటీ అయ్యారు. రాష్ట్రంలోని వనరులు, అవకాశాల గురించి వివరిస్తూ సీఐఐ ప్రతినిధులతో సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని అందుకు ప్రభుత్వం తరపున అవసరమైన సాయం చేస్తామని వెల్లడించారు. రాష్ట్రాన్ని పునర్నించే క్రమంలో పరిశ్రమలకు మెరుగైన రాయితీలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. పేదరికం లేని సమాజ స్థాపనకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. సంస్కరణలు రాజకీయంగా నష్టం చేకూర్చినా ప్రజలకు మంచి చేస్తాయని కొన్ని ఘటనలను కూలంకషంగా సీఐఐ ప్రతినిధులకు వివరించారు. ఆక్వా కల్చర్, హార్టికల్చర్ హబ్‌గా ఆంధ్రప్రదేశ్‌కి మంచి పేరుందని, ఫార్మా ప్రొడక్షన్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలతో వీటిని అనుసంధానం చేయాలని, వీటి కోసం కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించి పలు కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. సులభతర వ్యవసాయం అనేది నా విధానం అన్నారు. ఇతర పరిశ్రమలు, రంగాలతో పోలిస్తే వ్యవసాయ రంగం అనేక సంక్షోభాలను ఎదుర్కొంటోందన్నారు. నా దృష్టంతా వ్యవసాయ రంగం అభివృద్ధి పైనే మీకు ఆసక్తి ఉంటే కలిసి పనిచేద్దాం అన్నారు. పీ4 మోడల్‌లో మీరంతా మాకు సహాయం చేయాలని, కొంతమేర ఇబ్బందికరమైనా ఇది సాధ్యమే అన్నారు. పేదరిక నిర్మూలనలో మన వంతు పాత్ర పోషిద్దామని, దశాబ్ధాలుగా రిజర్వేషన్లు, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నప్పటికీ పేదరికం ఇప్పటికీ వేళ్లూనుకుపోయిందన్నారు. ప్రభుత్వాలు, ప్రైవేట్ వ్యక్తులు కలిసి వినూత్నమైన ఆలోచనలతో ప్రయత్నిస్తే పేదరిక నిర్మూలన సాధ్యమని నేను నమ్ముతున్నానని అన్నారు. అమరావతిలో నిర్మించాల్సిన సీఐఐ యూనివర్సిటీ గత విధానాల కారణంగా ముంబయికి తరలిందని, యూనివర్సిటీ సెంటర్‌ని అమరావతిలో నిర్మించేందుకు తోడ్పాటు అందించాలన్న సీఐఐ ప్రతినిధుల ప్రతిపాదన మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించారు. మీరు సీఐఐ 2వ యూనివర్సిటీని అమరావతిలో ప్రారంభించాలని మేం అందుకు అవసరమైన భూమిని కేటాయిస్తామన్నారు. మంచి ఆలోచనతో రండి అమలు చేసేందుకు మేం సంసిద్ధంగా ఉన్నామన్నారు. అమరావతిని అద్భుతమైన నగరంగా నిర్మించేందుకు అందరి తోడ్పాటు అవసరం అన్నారు.

## నేటి బాలల రేపటి పౌరులు

విశాలాంధ్ర - ఆనందపురం: విద్యార్థి దశ నుంచే అన్ని నేర్చుకోవాలని విజ్ఞానంతో కూడిన చదువు ప్రతి విద్యార్థికి ఉపయోగపడుతుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తనయుడు గంటా రవితేజ అన్నారు. ఆనందపురం మండలంలోని గొట్టిపల్లి హై స్కూల్‌లో విద్యార్థిని, విద్యార్థులకు ఆయన పుస్తకాలు, బ్యాగులను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటు క్రమశిక్షణ కూడా అవసరమని తెలిపారు. పాఠశాలలో వసతులు, భోజన సదుపాయాలు గురించి వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు గట్టమనేని బోసు బాబు, యార్లగడ్డ జీవన్, సర్పంచ్ బిఆర్‌బి నాయుడు, బమ్మిడి ఉమా, మీసాల సత్యనారాయణ, పాండ్రంకి అప్పలరాజు, మహంతి శివాజీ, తాడివాడ శివకృష్ణ ప్రశాంత్ కుమార్, బన్నీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సచివాలయంలో
## కూటమి నేతల ఫోటోలు ఏర్పాటు

విశాలాంధ్ర - ఆనందపురం: మండలంలోని లోడగలవాలం గ్రామ సచివాలయం నందు కూటమి సభ్యులు దేశ ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, భీమిలి శాసనసభ్యులు గాంటా శ్రీనివాసరావు ఫోటోలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పంచాయతీలో ఉన్న సమస్యల పరిష్కారానికి పార్టీలకు అతీతంగా కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ లోడగల రాజేశ్వరి రమణ, బమ్మిడి ఉమా సూర్యనారాయణ, తారక్, కొయ్య నాని, ఆల్తిరాజు, సురేష్, పైడ్రాజు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

విశాలాంధ్ర - తగరపువలస: 33/11కేవి చిట్టివలస సబ్ స్టేషన్ లో 11 కె.వి తాటితూరు రూరల్, 11 కె.వి తాటితూరు, దాకమర్రి వాటర్ వర్క్స్ ఫీడర్లపై మెంటెనెన్స్ వర్క్ కారణంగా ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని విద్యుత్ అధికారులు తెలిపారు. తాటితూరు పంచాయతీలలో గల ప్రాంతాలకు, అవంతి కాలేజీ ఏరియా, వాటర్ పంపింగ్ ఏరియాలలో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

## రైతు బజారులో
## బియ్యం, కంది పప్పు కౌంటర్ ప్రారంభం

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: ఉక్కునగరం రైతు బజారులో బియ్యం, కందిపప్పు కౌంటర్‌లను 78వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు గురువారం ప్రారంభించారు. బిపిటి సోనా మసూరు బియ్యం కిలో రూ.49లు, కంది పప్పు కిలో రూ.160లకు ఇవ్వబడుతుందని తెలిపారు. మార్కెట్‌లో ధరలు తగ్గే వరకు ఈ కౌంటర్లు కొనసాగుతాయని, ఉక్కునగరంతో పాటు చుట్టూ ఉన్న వార్డు ప్రజలందరూ ఈ సౌకర్యాన్ని వినియోగించు కోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఓ జి.సూర్య ప్రకాశ్‌రావు, గాజువాక ఏఎస్ఓ టి.కృష్ణ, సీఐటీయూ స్టీల్ యూనియన్ అధ్యక్షులు వై.టి.దాస్, టి.చిరంజీవి, పూర్ణ, వివి రమణ తదితరులు పాల్గొన్నారు.

## లారీ ఢీకొన్న ఘటనలో వ్యక్తికి గాయాలు

విశాలాంధ్ర - ఆనందపురం: భీమిలి క్రాస్ రోడ్ గారి పేట వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు కాగా విశాఖ కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్నాడు. వివరాల్లోకి వెళితే భీమిలి మండలం దేక్కతవానీపాలెం గ్రామానికి చెందిన పిమ్మి అప్పలరాజు (45) స్కూటీపై మధురవాడ వెళ్లి తిరిగి వస్తుండగా భీమిలి క్రాస్ రోడ్ గారి పేట సమీపంలో భీమిలి నుండి ఎదురుగా వస్తున్న లారీ అదుపుతప్పి ఢీకొంది. ఈ ఘటనలో అప్పలరాజు రోడ్డుపై పడి తలకు నుదుటకు, కుడికాలకు బలమైన గాయాలు కావడంతో స్పృహ తప్పి పడిపోయాడు. ఈ మేరకు స్థానికులు పోలీసులు సహాయంతో 108 వాహనంపై విశాఖ కేజీహెచ్ కు చికిత్స నిమిత్తం తరలించారు. కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్నట్లు పోలీసులు తెలిపారు. అప్పలరాజు కుమారుడు ప్రసాద్ ఇచ్చి ఫిర్యాదు మేరకు తిరుపతిరావు ఆదేశాల మేరకు ఆనందపురం ఎస్ఐ సంతోష్ ఆధ్వర్యంలో కేసు దర్యా ప్తు చేస్తున్నారు.

## వాటర్ ట్యాంకు పరిశీలన

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: జీవీఎంసీ 87వ వార్డు సిద్ధార్థ నగర్‌లో శిథిలావస్థకు చేరిన వాటర్ ట్యాంక్‌ను కార్పొరేటర్ బొండా జగన్నాథం పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్యాంక్ చుట్టుపక్కల ప్రజలు ఎక్కువగా సంచరిస్తున్నారని సిద్ధార్థ నగర్‌కు కళింగ వీధికి నడక దారి వలన ప్రజలకు హాని కలిగే అవకాశం ఉందన్నారు. దీనిని వెంటనే జీవీఎంసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లి వారి సూచనలతో నేలమట్టం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ కేదార్నాథ్, సచివాలయం సిబ్బంది జయశ్రీ, సరఫరా సునీల్, అప్పారావు, రమణ, నాయకులు జాన్ రమేష్, జోసెఫ్, పాల్, రాజు పాల్గొన్నారు.

## గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 6, జెడ్ ఫ్లిప్ 6ను
## విడుదల చేసిన శాంసంగ్

విశాలాంధ్ర - విశాఖ సిటీ: శాంసంగ్ ఈరోజు ప్యారిస్‌లో జరిగిన గెలాక్సీ అన్‌ప్యాక్డ్ కార్యక్రమంలో గెలాక్సీ బడ్స్3 మరియు గెలాక్సీ బడ్స్3 ప్రోతో పాటు తమ సరికొత్త గెలాక్సీ జెడ్ ఫోల్డ్6 మరియు గెలాక్సీ జెడ్ ఫ్లిప్6ని విడుదల చేస్తున్నట్లు వెల్లడించింది. కొత్త గెలాక్సీ జెడ్ సిరీస్ పరిచయంతో, శాంసంగ్ తమ అత్యంత వైవిధ్యమైన మరియు అనువైన ఫారమ్ ఫ్యాక్టర్‌ని ఉపయోగించడం ద్వారా వినూత్నమైన మొబైల్ అనుభవాలను అందించటం ద్వారా గెలాక్సీ ఏఐ యొక్క తదుపరి అధ్యాయాన్ని తెరుస్తోంది. గెలాక్సీ ఏఐ కమ్యూనికేషన్, ఉత్పాదకత మరియు సృజనాత్మకత యొక్క కొత్త శకాన్ని వేగవంతం చేయడానికి శక్తివంతమైన, తెలివైన, మన్నికైన ఫోల్డబుల్ అనుభవాన్ని ఉపయోగిస్తుంది. "శాంసంగ్ యొక్క సుదీర్ఘమైన ఆవిష్కరణ చరిత్ర , మొబైల్ స్పేస్‌లో అగ్రగామిగా ఉండటానికి మాకు వీలు కల్పించింది, మడతపెట్టగల ఫారమ్ ఫ్యాక్టర్‌ను సృష్టించి, మొబైల్ ఏఐ యుగానికి నాంది పలికింది. ఇప్పుడు, ఈ రెండు పరిపూరకరమైన సాంకేతికతలను ఒకచోట చేర్చి, ప్రపంచవ్యాప్తంగా ఉన్న వినియోగదారుల కోసం కొత్త అవకాశాలను తెరువడానికి మేము సంతోషిస్తున్నాము, "అని శాంసంగ్ ఎలక్ట్రానిక్స్‌లో మొబైల్ ఎక్స్‌పీరియన్స్ బిజినెస్ ప్రెసిడెంట్ మరియు హెడ్ టిఎం రోహ్ అన్నారు. "మా ఫోల్డబుల్స్ ప్రతి వినియోగదారు యొక్క ప్రత్యేక అవసరాలను తీరుస్తాయి. ఇప్పుడు గెలాక్సీ ఏఐ యొక్క శక్తితో మెరుగుపరచబడ్డాయి, శాంసంగ్ మునుపెన్నడూ లేని అనుభవాన్ని అందిస్తోంది" అని జోడించారు.

## నేడు మధురవాడలో విద్యుత్ ఉండని ప్రాంతాలు

విశాలాంధ్ర - మధురవాడ: క్రికెట్ స్టేడియం దరి గల పీఎం పాలెం సబ్ స్టేషన్ 11కే.వి.ఫీడర్ విద్యుత్ సరఫరా మెరుగుపర్చే పనులు చేపడుతున్న కారణంగా జూలై 12 శుక్రవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరాను కొన్ని ప్రాంతాల్లో నిలిపివేయడం జరుగుతుందని ఆయా ప్రాంతాల్లోని విద్యుత్ వినియోదారులు సహకరించాలని విద్యుత్ జోన్ 3 నిర్వహణ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పోలాకి శ్రీనివాస్‌రావు గురువారం ఓ ప్రకటనలో కోరారు. ఎదిగిన చెట్లను, కొమ్మలను ఇతర ఆటంకాలను తొలగించి సరఫరాను మెరుగుపరిచే పనులు చేపడుతున్నందున మధురవాడ ఏడో వార్డు పరిధి వేంకటేశ్వర స్వామి గుడి ప్రాంతం, ఖుషి షాపింగ్ మాల్ ప్రాంతం, వుడా కాలనీ మెయిన్ రోడ్, శివాలయం వీధి, వుడా కాలనీ, ఆరో వార్డులో కార్ షెడ్, సాంకేతిక కాలేజ్, పోస్ట్ ఆఫీస్ మొదలైన ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేయటం జరుగుతుందని, ఆయా ప్రాంతాల వినియోగదారులు తమకు సహకరించాలని ఆయన కోరారు.

## 13న డొక్కా సీతమ్మ అన్నదానం

విశాలాంధ్ర - ఆనందపురం: మండలంలో వెల్లంకి గ్రామపంచాయతీలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చాలా సందర్భంలో అన్నా క్యాంటీన్ మాదిరిగా డొక్కా సీతమ్మ క్యాంటీన్ కూడా పెట్టాలని పలుమార్లు పలు సభల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా భీమిలి నియోజకవర్గం వెల్లంకి గ్రామం ఆనందపురం మండల జనసేన ఉపాధ్యక్షులు గొలగాని గోవింద్( బాలు) తమ అధ్యక్షుడు చెప్పిన మాట ప్రకారం తన పంచాయతీ వంతుగా వెల్లంకి గ్రామపంచాయతీ నాయకులు, కార్యకర్తలు ,అభిమానుల ఆర్థిక సహాయంతో డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమం శనివారం మధ్యాహ్నం 12 గంటల నుంచి వెల్లంకి గ్రామపంచాయతీ కూడలి భీమిలి రోడ్డు(వెల్లంకి రోడ్డు డౌన్ ) అన్న దాన కార్యక్రమం ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు, దక్షిణ శాసనసభ్యులు వంశీకృష్ణ యాదవ్, భీమిలి జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ పంచకర్ల సందీప్ కూటమి హాజరు కావాలని కోరారు.

## 'జనరేషన్ గ్రీన్' క్యాంపెయిన్‌కు సహకారాన్ని
## అందించనున్న ఏఐసిటిఈ, ఒప్పో ఇండియా

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఏఐసిటిఈ), ఒప్పో ఇండియా నేడు తమ 'జనరేషన్ గ్రీన్' క్యాంపెయిన్‌ను ప్రకటించాయి. ఇది 100-రోజుల కార్యక్రమం-1 ఎం1బీ (వన్ మిలియన్ ఫర్ వన్ బిలియన్) ద్వారా నిర్వహిస్తుండగా, భారతదేశంలోని కళాశాలల్లో 5,000 ఇంటర్న్‌షిప్ అవకాశాల ద్వారా యువతలో గ్రీన్ నైపుణ్యాలను ప్రోత్సహిస్తుంది. లింక్డ్ఇన్ గ్లోబల్ గ్రీన్ స్కిల్స్ రిపోర్ట్ 2023 ప్రకారం, గ్రీన్ స్కిల్స్ ఉన్న ఉద్యోగార్థులు సగటు వర్క్‌ఫోర్స్ కన్నా 29 శాతం ఎక్కువ ఉద్యోగాలు పొందే అవకాశం ఉంది. ఈ ప్రయత్నం వాతావరణ- స్పృహతో కూడిన నైపుణ్యాలను పెంపొందిస్తుంది. ఇది విద్యార్థుల జ్ఞానాన్ని రేపటి అవకాశాల కోసం భవిష్యత్తుకు సిద్ధంగా ఉండేలా చేస్తుంది. అలాగే, 5000 సస్టైనబిలిటీ ఇంటర్న్‌షిప్‌లను అందించుందకు ఏఐసిటిఈ, ఒప్పో ఇండియా భాగస్వామ్యం ఉపయుక్తమౌతుందని ఇంటర్న్‌షిప్‌లలో పాల్గొనే విద్యార్థులు 2-3 అకడమిక్ క్రెడిట్‌లను కూడా సంపాదించవచ్చు' అని ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు.

# ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పూర్తి చేస్తాం: సీఎం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ఉత్తరాంధ్ర జిల్లాల పర్యటనలో భాగంగా అనకాపల్లి జిల్లా దార్లపూడిలో పోలవరం ఎడమ కాలువను ఆయన పరిశీలించారు. అంతకుముందు దానికి సంబంధించిన ఫొటో ప్రదర్శనను తిలకించి అధికారులకు పలు సూచనలు చేశారు. కాలువను పరిశీలించిన అనంతరం అక్కడి ప్రజలను ఉద్దేశించి సీఎం మాట్లాడారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పూర్తిచేస్తే ఈ జిల్లా అభివృద్ధి చెందుతుందన్నారు. రాష్ట్రం నిలదొక్కుకునేందుకు తన బాధ్యతను నెరవేరుస్తానని చెప్పారు. వైకాపా పాలనతో రాష్ట్రం మొత్తం దివాలా తీసిందని, డబ్బుల్లేని పరిస్థితి నెలకొందన్నారు. ప్రధాని మోదీని కలిసి రాష్ట్ర పరిస్థితి వివరించినట్లు సీఎం తెలిపారు.తెదేపా హయాంలోనే పోలవరం 72 శాతం పూర్తిచేశామని, గత ప్రభుత్వం ఆ ప్రాజెక్టును గోదావరిలో కలిపేసిందన్నారు. పోలవరం ఎప్పుడు పూర్తవుతుందో చెప్పలేని పరిస్థితికి తీసుకొచ్చారన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతితో ప్రతి ఎకరాకూ నీరందుతుందన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తికి రూ.800 కోట్లు ఖర్చవుతుందని, దీని ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. టెండర్లు పిలిచి వీలైనంత త్వరగా ప్రాజెక్టును పూర్తిచేస్తాం అన్నారు. పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం ద్వారా 2500 క్యూసెక్కుల నీటిని తీసుకురావొచ్చునని, గోదావరి జలాలు అనకాపల్లి జిల్లాకు రావాలని, ఈ జిల్లాకు సాగునీరందిస్తే నా జన్మ సార్థకం అవుతుందన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు వంశధార వరకు వెళ్తుందని, గోదావరి, కృష్ణా, వంశధార, పెన్నా నదులను అనుసంధానం చేయాలన్నారు. దాంతో రాష్ట్రంలో కరవు లేకుండా చేస్తాం అన్నారు. అనకాపల్లి జిల్లాలో 3 చక్కెర కర్మాగారాలను పడకేసే పరిస్థితికి తీసుకొచ్చారని, రైతులకు న్యాయం చేయడం ఎన్డీయే కూటమి కర్తవ్యం అన్నారు. అబద్ధాలు చెప్పే నేతల వ్యాఖ్యలు ఎప్పటికప్పుడు ఖండించాలని, కరడుగట్టిన ఆర్థిక ఉగ్రవాదులు విశాఖను దోచుకున్నారన్నారు. ప్రజల భూములన్నీ కొట్టేయాలనుకున్నారని, ఇచ్చిన హామీ మేరకు ఉచిత ఇసుక పంపిణీ చేస్తున్నాం అన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశాం అని చంద్రబాబు వివరించారు.

# ఈస్టర్న్ పవర్ మొబైల్ యాప్ ద్వారా విద్యుత్ బిల్లులు చెల్లించండి

### ఈపీడీసీఎల్ ఫైనాన్స్ డైరెక్టర్ డి.చంద్రం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ఇటీవల సరికొత్త ఫీచర్లతో ప్రారంభించిన 'ఈస్టర్న్ పవర్' మొబైల్ యాప్ ద్వారా విద్యుత్ బిల్లులను సులభంగా చెల్లించవచ్చని ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్) ఫైనాన్స్ డైరెక్టర్ డి.చంద్రం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈస్టర్న్ పవర్ మొబైల్ యాప్‌ను వినియోగిస్తున్న వినియోగదారుల సంఖ్య లక్ష నుంచి 5.07 లక్షలకు పెరిగిందని కేవలం వారం రోజుల్లోనే 4 లక్షలకు పైగా వినియోగదారులు మొబైల్ యాప్ ను ఇన్‌స్టాల్ చేసుకున్నారని తెలిపారు. రోజువారీ లావాదేవీల సరాసరి సంఖ్య 5,000 నుంచి అత్యధికంగా 70,000 వరకు పెరిగాయన్నారు. అదేవిధంగా మొబైల్ యాప్ ద్వారా విద్యుత్ బిల్లుల చెల్లింపులు గత నెల మొదటి 10 రోజుల్లో రూ.3 కోట్లు వసూలు కాగా ఈ నెల 10 తేదీ వరకు యాప్ ద్వారా రూ.50 కోట్లు చెల్లించడం జరిగిందన్నారు. ఆన్‌లైన్ చెల్లింపుల కోసం నేరుగా థర్డ్ పార్టీ యాప్ లను ఉపయోగించలేనప్పటికీ, 'ఈస్టర్న్ పవర్' మొబైల్ యాప్ ద్వారా విద్యుత్ బిల్లులను వినియోగదారులు తమ ఫోన్ పే, జీ పే, పే టిఎం, ఇతర యాప్స్‌తో పాటు నెట్ బ్యాంకింగ్, డెబిట్, క్రెడిట్, వాలెట్స్, క్యాష్ కార్డ్స్ ద్వారా వినియోగదారులు పెద్దఎత్తున చెల్లిస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా యాప్ ద్వారా విద్యుత్ సంబంధిత సమస్యలను ఫిర్యాదు చేయడం, బిల్లు వివరాలు, బిల్లు లెక్కింపు వంటి మరెన్నో ఫీచర్లను అందిస్తున్నామని తెలిపారు. %ూ=% కోడ్ ను స్కాన్ చేయడం ద్వారా, లింకు ద్వారా ఈస్టర్న్ పవర్ మొబైల్ యాప్ ను గూగుల్ ప్లేస్టోర్ నుంచి సురక్షితంగా డౌన్లోడ్ చేసుకోవచ్చన్నారు. ఈస్టర్న్ పవర్ మొబైల్ యాప్ ను ఇన్స్టాల్ చేసుకొని తమ మొబైల్స్ ద్వారా విద్యుత్ బిల్లులను సురక్షితంగా, సులభతరంగా చెల్లించవచ్చని వినియోగదారులకు డైరెక్టర్ డి.చంద్రం విజ్ఞప్తి చేసారు.

# మధురవాడలో మాజీ కార్పొరేటర్ సోంబాబు రుబాబు...

### తన కబ్జాలను, ఆక్రమణలను ప్రశ్నించిన మీడియాపై జులుం...

విశాలాంధ్ర - పీఎం పాలెం: అక్రమాలను ప్రశ్నించిన మీడియా ప్రతినిధులపై తన రుబాబు ప్రదర్శిస్తూ 4వ వార్డు మాజీ కార్పొరేటర్ సోంబాబు వైఖరిపై పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గురువారం స్వయానా అధికార పార్టీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హాజరైన ఒక కార్యక్రమంలో మీడియా ప్రతినిధులు ప్రభుత్వ భూముల ఆక్రమణపై ప్రశ్నించినందుకు మీడియా ప్రతినిధులకు వార్నింగ్ ఇస్తూ, వేలు చూపించి మీ అంతు చూస్తా అంటూ సోంబాబు చుర్రు బుర్రులాడారు. 7వ వార్డు సర్వే నంబర్ 175/4లో గత అధికార పార్టీ నాయకులు హయాంలో కబ్జా అయిన 30 సెంట్ల ప్రభుత్వ భూమి అవకతవకలపై గంటాను మీడియా ప్రతినిధులు ప్రశ్నించడంతో తట్టుకోలేని సోంబాబు తీవ్ర ఆగ్రహంతో ఊగిపోయారు. ఈ భూ కబ్జాను ఎమ్మెల్యే గంటా వద్ద సరిచేసుకుని లబ్ధి పొందాలని ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇదే భూ కబ్జాపై మీడియా ప్రతినిధులు ప్రశ్నించడంతో ఎమ్మెల్యే గంటా కార్యక్రమం నుంచి వెళ్లిపోయిన వెంటనే పాత్రికేయులపై మాజీ కార్పొరేటర్ సోంబాబు రెచ్చిపోయారు. తన దారికి అడ్డు రావద్దని, అడ్డు వచ్చే పాత్రికేయులను అంతు చూస్తానంటూ వేలెత్తి చూపించి దురుసుగా ప్రవర్తించారు. అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీకి కొమ్ముకాసి ప్రభుత్వ భూములు కొల్లగొడుతూ గతంలో అనేక కేసులను సైతం ఎదుర్కొని జైలుకు వెళ్లిన సోంబాబు వైఖరిపై స్థానిక ప్రజలు కూడా ఛీ కొడుతున్నారు. నిత్యం భూ లావాదేవీలతో సెటిల్మెంట్లు చేసుకోవడమే పనిగా టీడీపీకి తీవ్ర నష్టం తీసుకొస్తున్నారని అదే పార్టీకి చెందిన కొంతమంది నాయకులు, కార్యకర్తలు కూడా అధిష్టానానికి ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఈ ప్రభుత్వంలో ఇలాంటివి ప్రశ్నించకూడదంటూ మీడియాకు హుకుం జారీ చేసిన సోంబాబుపై చర్యలు తీసుకోవాలని మీడియా ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు. హద్దు మీరితే పాత్రికేయులు అంతు చూస్తానంటూ బెదిరింపులుకు దిగిన మాజీ కార్పొరేటర్‌పై టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబుకు సైతం ఫిర్యాదు చేస్తామని తెలియజేశారు.

# నిరంతరాయ విద్యుత్‌కు ప్రత్యేక కార్యాచరణ

### ఏపీఈపీడీసీఎల్ సిఎండి పృథ్వీతేజ్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: వినియోగదారులకు విద్యుత్ సరఫరా లో ఎటువంటి అంతరాయాలు లేకుండా, నాణ్యమైన విద్యుత్ ను అందించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టామని ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి ఒక ప్రకటన లో పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారి ఆదేశాలకనుగుణంగా సంస్థ పరిధిలోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, రాజమహేంద్రవరం, ఏలూరు సర్కిళ్ల పర్యవేక్షక ఇంజనీర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల వరకు టెలి కాన్ఫరెన్స్ లు నిర్వహించడం ద్వారా అంతరాయాలను నివారించేందుకు పలు సూచనలనిచ్చామన్నారు. జిల్లాలవారీగా తరచూ ఏర్పడుతున్న అంతరాయాలను గుర్తించేందుకు 33 కెవి ఫీడర్స్, 11 కెవి ఫీడర్స్ ని ఎంపిక చేసుకొని వాటిని సర్వే చేసి లోపాలను పిఎంఐ సర్వే మొబైల్ యాప్ లో నమోదు చేస్తారని తెలిపారు. ఇందులో భాగంగా గాలి వేసేటప్పుడు చెట్ల కొమ్మలు తగలడం, ఒరిగిన స్తంభాలు, తుప్పుపట్టిన స్తంభాలు, పొట్టి స్తంభాలు, స్తంభాల మధ్య దూరం ఎక్కువగా ఉండి వేలాడుతున్న వైర్లు, ఇన్సులేటర్ పగుళ్లు, సపోర్ట్ వైర్లు, సపోర్ట్ స్తంభాలు లేకపోవడం మొదలగు విషయాలను నమోదుచేసి వాటిని త్వరితగతిన సరిచేసి అంతరాయాలను పూర్తిగా తగ్గించి వినియోగదారులకు మెరుగైన నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందించేందుకు ఆదేశాలిచ్చామన్నారు. అందుకనుగుణంగా ఈ రోజు శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, రాజమహేంద్రవరం, ఏలూరు సర్కిళ్ల వారీగా సుమారు 500 ఫీడర్లను సర్వే చేయటం ప్రారంభించామని, లోపాలను పిఎంఐ సర్వే యాప్ లో నమోదుచేసి వాటిని సరిచేసి అంతరాయాలను తగ్గిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిరంతరాయంగా కొనసాగించి వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో అంతరాయాలు లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యుత్ సంబంధిత సమస్యలను టోల్ ఫ్రీ నంబర్ 1912 కు తెలియచేస్తే సకాలంలో పరిష్కరిస్తామన్నారు.

# జ్యువెలరీ ఎమినెన్స్ అవార్డ్ 2024లో కీర్తిలాల్స్‌కి రెండు అవార్డులు

విశాలాంధ్ర - విశాఖ సిటీ: సాటిలేని హస్తకళా నైపుణ్యానికి, కాలాతీత శోభకీ మారుపేరుగా నిలిచే కీర్తిలాల్స్, జైపూర్ లో జరిగిన జ్యువెలరీ ఎమినెన్స్ అవార్డ్స్ (జెఇఎ) 2024లో రెండు ప్రతిష్టాత్మక అవార్డులని గెలుచుకుంది. ఈ బ్రాండ్ అక్కడ "జెమ్?ఫీల్డ్స్ కలర్ స్టోన్ బ్రైడల్ జ్యువెలరీ", ఇంకా "డైమండ్ బేంగిల్ / బ్రేస్లెట్" అవార్డులని అందుకుంది. ఈ సందర్భంగా కీర్తి లాల్ బిజినెస్ స్ట్రాటజీ డైరెక్టర్ సూరజ్ శాంతకుమార్ మాట్లాడుతూ బ్రాండ్‌కు ఆభరణాల రూపకల్పనలో నవీకరణ, సృజనాత్మకత, శ్రేష్టతపట్ల వున్న నిబద్ధతకు గాను ఈ అవార్డులు గుర్తింపుగా నిలుస్తాయన్నారు. కీర్తిలాల్స్ సాధించిన ఈ విజయం, సాంప్రదాయం, ఆధునికతల మేలు కలయికతో విశిష్టమైన ఆభరణాలని రూపుదిద్దడంలో ప్రత్యేకతని ఎత్తిచూపుతుందన్నారు. మనసుని దోచుకునే శ్రేష్టమైన నగల్ని రూపుదిద్దడానికి సాంప్రదాయ హస్తకళానైపుణ్యాన్ని, సమకాలీన డిజైన్లతో మేళవించి కీర్తిలాల్స్ ఎప్పుడూ పరిశ్రమలో సరికొత్త ప్రమాణాల్ని నెలకొల్పడాన్ని కొనసాగిస్తూనే వుందన్నారు. సున్నితమైన, అతిచక్కటి ఆభరణాల విషయంలో తన సారథ్యస్థానాన్ని మరోసారి దృఢపరుచుకుంటూ పరిశ్రమ సారథిగా కీర్తిలాల్స్ తన స్థానాన్ని పదిలపరుచుకుందని తెలిపారు.

# మట్టి నమూనా పరీక్షలు ద్వారా అధిక ప్రయోజనాలు

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం మండలం వెల్లంకి గ్రామ పంచాయతీ గారిపేటలో గురువారం వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ, విశాఖపట్నం ఆధ్వర్యంలో మట్టి నమూనాల పరీక్షలు జరిపారు. భీమిలి సహాయ వ్యవసాయ సంచాలకులు బి.విజయ్ ప్రసాద్, కేంద్రీయ విద్యాలయం, విశాఖపట్నం విద్యార్థులు 25 మంది రైతులకు భూసారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి భూసార పరిరక్షణ కొరకు మట్టి నమూనాలను సేకరించి వాటిని విద్యార్థులతో పరీక్ష చేయించి వాటి ఫలితాలను రైతులకు అందించి తదనుగుణంగా ఎరువుల వాడడం ద్వారా భూమి ఆరోగ్యాన్ని కాపాడి పంట దిగుబడిని పెంపొందించే విధానాన్ని ప్రాక్టికల్‌గా తెలియపరిచారు. కార్యక్రమంలో జిల్లా శిక్షణా కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు సిహెచ్.సుబ్రమణ్యం మాట్లాడుతూ భూసారాన్ని పెంపొందించడానికి పచ్చి రొట్ట ఎరువులు, వానపాముల ఎరువు, పెంట, సహాయ వ్యవసాయ సంచాలకులు టి.దాస్ విద్యార్థులకు తెలియపరిచారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి సిహెచ్ సంధ్యరత్నప్రభ, ఏవో సురేష్, వెళ్ళంకి గ్రామ పంచాయితీ ఎంపీటీసీ పి.అప్పలనాయుడు, వైస్ సర్పంచ్ కె.శ్రీనివాస్, స్థానిక రైతులు నరసింగరావు, రాజు, ముత్యాలరెడ్డి, అప్పలరాజు, స్థానిక గ్రామ వ్యవసాయ సహాయకులు రమేష్, పాల్గొన్నారు.